
# శిల చిగురించింది

కాకాని కమల



**సాయంత్రం ...**

సమయం ఆరు గంటలు దాటుతూంది.

సంధ్య వెలుగు పూర్తిగా అంతరించింది.

నలుదిశలా చీకట్లు క్రమంగా చిక్కబడుతున్నాయ్.

ఊరి చివర పెద్ద పెద్ద కొండరాళ్ళ నడుమ 'హోరు'మని శబ్దం చేస్తూ పొంగి పొరలుతూంది సముద్రం. అలలు అంతెత్తున లేచి కొండరాళ్ళకు తగిలి విరిగి పడుతున్నాయి. వర్షాకాలం కావడంతో నీరు నిండుగా ఉంది.

ఊళ్ళో అంతా లైట్లు వెలుగుతున్నాయి.

కానీ ఊరి చివర ప్రాంతం కావడంతో అక్కడ చీకటి నిండి ఉంది.

ఆ చీకట్లో చీకటిలా ఒక స్త్రీ వేగంగా పరుగులాంటి నడకతో ఎత్తుగా ఉన్న కొండరాళ్ళ మీదికి ఎక్కుతూంది.


ఆ కొండరాళ్ళ మధ్య కొంత దూరంగా రెల్లుపొదల మధ్య కూర్చుని ముక్కనంజుతూ నాటు సారా తాగుతూ తీరుబడిగా విడిది చేసినట్టు కూర్చున్న రౌడీ గంగులు కళ్ళు చికిలించి ఎత్తుగా ఉన్న ఆ కొండరాళ్ళ వైపు చూశాడు.

చీర చెంగు రెపరెపలాడుతూంది. జుత్తు ముడి విడిపడి పాయలు గాలికి పిచ్చిగా ఎగురుతూ చిక్కులు పడుతున్నాయి.

సందేహం లేదు! ఎవరో స్త్రీ!

చేతి వేళ్ళ మధ్య ఎర్రగా కాలుతున్న బీడీని నోట్లో పెట్టుకుని గట్టిగా దమ్ము పీల్చి సీసా ఎత్తి మరి కొంత నోట్లో పోసుకున్నాడు. వాడి కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా ఉన్నాయి. గుండెలోంచి తన్నుకువస్తున్న ఎక్కిళ్ళని ఆపుకొంటూ రాయికి జార్లబడి కళ్ళు చికిలించి మళ్ళీ ఇంకొకసారి తేరిపార చూశాడు ఎత్తుగా ఉన్న ఆ కొండరాళ్ళ వైపు.

ఆ స్త్రీ ఎవరో గాని, ఇంకా అలాగే వేగంగా,



వరుగులాంటి నడకతో ఆ రాళ్ళగుట్ట పైకి ఎక్కుతూంది.

ఊరి చివర, ఆ సముద్రపు ఒడ్డున, కొండరాళ్ళ నడుమ, తుప్పల మధ్య గంగులు కూర్చున్నాడు. ఒకవిధంగా చెప్పాలంటే అది రౌడీ గంగులు రహస్య స్థావరం.

గంగులుది పిక్‌పాకెటింగ్ వృత్తి. నా అన్నవాళ్ళు లేరు. పది సంవత్సరాలుగా ఆ వృత్తిలో రికామీగా బతుకుతున్నాడు.

జంక్షన్స్‌లోనూ, బస్సు స్టాపుల దగ్గరా, సినిమా హాళ్ళ ముందూ, రైల్వే స్టేషన్స్‌లోనూ కాపేసి దొరికిన కాడికి జేబులు కత్తిరించి దొంగిలించడం, ఆ డబ్బుతో హాయిగా తినడం, తిరగడం, తాగడం.

ఎప్పుడైనా పోలీసులు పట్టుకుంటే అత్తారింటికి వెళ్ళి వచ్చినట్టు పెళ్ళి కొడుకులా స్టేషన్‌కి వెళ్ళి వస్తాడు. అక్కడ ఏం చేస్తాడో, ఎవరిచేత సిఫార్సులు చేయిస్తాడో తెలియదు. కాని ఎప్పుడూ పట్టుమని పది రోజులు కూడా జైల్లో కూర్చోలేదు. ఇలా వెళ్ళి అలా వస్తాడు.

పగలంతా ఊరంతా చక్కర్లు కొట్టి పర్సులు కొట్టెయ్యడం, సాయంత్రం అవగానే ఊరి-చివర ఆ కొండరాళ్ళ మధ్య కూర్చుని నీట్‌గా సీసాలు కొట్టెయ్యడం, దొంగిలించిన పర్సులు సముద్రంలోకి విసిరెయ్యడం-ఇదీ గంగులు దినచర్య.

ఒకటో తారీఖున, సినిమా రిలీజైన రోజు గంగులు జేబు బరువుగా ఉంటుంది. సందు చిక్కితే ఆడవాళ్ళ మెడల్లో బంగారు గొలుసులు కూడా కత్తిరించి డబ్బు చేసుకొంటాడు.

ఒకో రోజు సైకిల్ అద్దెకి తీసుకుని రోడ్డమ్మట బయలుదేరుతాడు. ఎవరైనా ఆడవాళ్ళు ఒంటరిగా వెడుతుంటే వాళ్ళ చేతుల్లో లగేజో, లేక భుజానికి తగిలించుకున్న బ్యాగులో, అదీగాకపోతే మెడలో మంగళసూత్రాల తాడో గబాల్న ఊడలాక్కుని మెరుపు వేగంతో అదృశ్యం అవుతాడు. దొంగతనం చేసి కళ్ళలో కారం కొట్టి మాయం అవడంలో గంగులుకి సాటి దొంగ ఆ ఊళ్ళో లేడు. అతని వృత్తి అంతా పగటిపూటే! రాత్రి దొంగతనాలు ఇంకా మొదలు పెట్టలేదు.

బడిముందు జంతికలు అమ్ముకొనే రత్తాలుతోటీ, సెంటర్లో పూలదండలు అమ్ముకొనే చాంద్‌బీతోటీ స్నేహం కూడా ఉంది. అప్పుడప్పుడూ తన సంపాదనలో కొంత వీళ్ళకోసం ఖర్చు పెడతాడు. పగలంతా ఎక్కడెక్కడ తిరిగినా సాయంత్రం అయ్యేసరికి ఊరి చివర ఆ కొండరాళ్ళ మధ్య రెల్లు పొదల మాటుకి చేరడం మాత్రం మానడు. తాగి అర్ధరాత్రి ఎప్పుడో గుడిసెకి వెడతాడు.

రోజూలాగే అలవాటు ప్రకారం ఈ రోజూ ఆ రెల్లుపొదల్లో కూర్చున్నాడు. సంజె వెలుగు అంతరించి క్రమంగా మసక చీకట్లు ముసురుకుంటున్నాయి.

యాథాలాపంగా తల ఎత్తిన గంగులు ఉలిక్కిపడ్డాడు.

సాయంత్రం అయిందంటే అక్కడికి ఎవరెవరో వస్తూనే ఉంటారు. దూరంనుంచి వాళ్ళంతా రెల్లుపొదల్లో కూర్చున్న గంగులుకి కనిపిస్తూనే ఉంటారు. కాని వాళ్ళకి గంగులు కనిపించడు.

ఒకోసారి గాయకులు వస్తారు. ఆ సముద్రపు ఒడ్డున, ఆ రాళ్ళగుట్ట మీద కూర్చుని చేతులూ, తలా తిప్పుతూ గొంతెత్తి పాడుకుని వెడతారు.

చిత్రకారులు వస్తారు. ఏవేవో గీసుకుని వెడతారు.

రచయితలు వస్తారు. కాస్సేపేవో కాగితాల మీద గిలికి వెడతారు.

యువ ప్రేమికులు వస్తారు. చాటుమాటు ప్రేమ వ్యవహారం నడిపి వెడతారు. ఆ ఫార్సంతా గంగులుకి అలవాటే.

'ఇప్పుడు అలా వేగంగా కొండరాయి మీదకి ఎక్కుతున్న ఈ అమ్మాయి అంతే! అటువంటిదే-ఏదో బావతు! ఇంకా స్సేపట్లో ఆవిడ జతగాడు వస్తాడు' అనుకున్నాడు. అటూ ఇటూ తల తిప్పి అందినంతమేరా దృష్టి సారించాడు.

గుక్క గుక్క సీసాలోది తాగుతూ అలా నిశ్శబ్దంగా చూస్తూ ఊరుకున్నాడు. ఆ స్త్రీ కోసం వచ్చే ఇంకో మనిషి కోసం చూశాడు. కాని గంగులు ఊహించినట్టు పది నిముషాలు గడిచినా ఆమె వెనకాల ఎవరూ జతగాడు రాలేదు సరికదా, ఆమె నడక ఆపకుండా అలా వేగంగా పడుతూ, లేస్తూ పైపైకి ఎక్కుతూంది. ఎదర గాలికి తట్టుకుంటూ ఆ కొండరాతి అంచుకు ఎక్కుతూంది.

ఆపైన కాస్త దూరంలో 'డేంజర్' అన్న ఎర్రబోర్డు ఉంది. అక్కడ కరెంటు తీగలు కూడా ఉన్నాయి. కాని ఆ ఆడమనిషి ఎవరో గాని అటువైపే వెడుతూంది.

'తెలిసి వెడుతోందా? లేక తెలియక ఆ ప్రమాదభరితమైన చోటకి వెడుతూందా?' గంగులు నొసలు ముడిపడ్డాయి.

ఇంతలో ఆ స్త్రీ వేగంగా ఆ కొండరాయి అంచుకి చేరుకుంది.

గంగులులో చలనం వచ్చింది. తాగుడువల్ల మొద్దుబారిన అతని మెదడు కొద్దిగా పని చేయ నారంభించింది.

చేతిలో సీసా రెల్లుతుప్పల్లోకి విసిరి గబాల్న లేచి నిల్చున్నాడు. 'ఇదేదో ఆత్మహత్య బావతులా

ఉందే!?" అనుకుంటూ చేతిలో బీడీ గిరాటేసి మెళ్ళో మఫ్లర్ తీసి తలకి బిగించాడు. ఆ కొండరాయి వెనక వైపునుంచి వెళ్ళి వేగంగా వరుగులాంటి నడకతో ఆ గుట్ట ఎక్కసాగాడు.

చీకటి క్రమంగా చిక్కబడుతూంది.

నముద్రం హెూరుమని శబ్దం చేస్తూ నురగలు కక్కుతూంది.

గంగులుకి తాగుడు తెచ్చిన మైకం వల్ల మెదడు నరిగ్గా వని చెయ్యడం లేదు. దృష్టి తప్పుతూంది. కాళ్ళు నహకరించడం లేదు. అయినా గంగులు శక్తి కూడగట్టుకుని వేగంగా కొండరాళ్ళ మీదుగా అంచుకు ఎగబ్రాకసాగాడు.

'ఆగు' అని అరుద్దామనుకున్నాడు. కాని ఆ వని చెయ్యలేదు. ఆమె ఆగకుండా మరింత వేగంగా వరిగెడితే కష్టం. అందుకే తూలిపోతున్న శరీరాన్ని అదుపు చేనుకొంటూ తనే ముందుకి వేగంగా వరిగెత్తసాగాడు. ఇంతలో ఆ అమ్మాయి కొండరాయి చివరి అంచుకు చేరుకుంది.

తలెత్తిన గంగులు నిర్విణ్ణుడయ్యాడు. ఆమె స్తిమితంగా 'డేంజర్' అన్న బోర్డు దగ్గర నిల్చుని గాలికి ఎగురుతున్న వైట చెంగును నడుం చుట్టూ గట్టిగా బిగించింది. పిచ్చిగా చిక్కులు వడుతూ బుజాల నిండా వరుచుకున్న వెంట్రుకలను రెండు చేతుల్తో గట్టిగా బిగించి గట్టిగా ముడి పెట్టుకొంది.

"ఆగు!" గంగులు ఆవేశంతో కేక పెట్టాడు. కాని ఆ కేక ఆమెదాకా చేరలేదు. హెూరుమంటున్న నముద్ర ఘోషలో కలిసిపోయింది. ఆమె రెండు చేతులూ జోడించి కళ్ళు మూసుకుంది.

గంగులు గుండె ఝల్లుమంది. బలమంతా కూడదీసుకుని ఒక్క అంగలో దూకినట్టు ఆమె వెనకగా వెళ్ళి ఆమె రెక్క వట్టుకుని విసురుగా వెనక్కి గుంజాడు. అంతే!

ఆమె "అమ్మా" అని భయంతో కెవ్వున కేక పెడుతూ ఒక వక్కగా రాళ్ళగుట్ట మీద వడింది.

ఆ విసురుకి ఆమెతోపాటు తూలి గంగులు కూడా రాళ్ళగుట్ట మీద వడ్డాడు.

మోకాళ్ళూ, చేతులూ గీరుకుపోయాయి. అయినా నిర్లక్ష్యంగా లేచి నిల్చుని ఆమెకేసి చూస్తూ, "ఎంత వని చేశావు, తల్లీ! ఒక్క నిముషం ఆలస్యం అయినా నిండు ప్రాణం బలి పెట్టుకుని ఉండేదానివి కదా?" అన్నాడు కాస్త మందలిస్తున్నట్టు.

అంతే! ఆమె తుఫానులో ఆకులా నిలువెల్లా వణకిపోతూ రెండు చేతులూ ముఖంమీద పెట్టుకుని భోరున ఏడవసాగింది. క్షణంలో ఆమె దుఃఖం వెక్కిళ్ళలోకి దిగింది. కరుడు గట్టిన నల్లని కారుమేఘం చల్లగాలి తగిలి జోరున వర్షించినట్లు...ఆమె చెక్కిళ్ళపై కన్నీరు సన్నగా కాల్వలు కట్టింది.

గంగులు దిగ్భ్రాంతి చెందాడు.

"ఎందుకు తల్లీ ఏడుస్తావ్? చచ్చిపోతే కష్టాలు తీరతాయా? చచ్చిపోవటం వెర్రితనం తల్లీ!" అన్నాడు ఓదారుస్తున్నట్టు.

ఆమె చివ్వున తలెత్తింది.

"బ్రతికితే మాత్రం తీరతాయా కష్టాలు?" ఎదురు ప్రశ్న వేసింది.

"తీరతాయో తీరవో! కాని కష్టాలు లేని దెవరికి చెప్పు? అట్లా అనుకుంటే అంతా చచ్చిపోవలసిన వాళ్ళమే! నామటుకు నాకు లేవా కష్టాలు?"

ఆమె పైట చెంగుతో కన్నీళ్ళు తుడుచుకుంది.

"రోజూ చస్తూ బ్రతికేకంటే ఒక్కసారే చచ్చిపోవాలనుకున్నాను. కాని...నువ్వు..." ఆవేశంగా తలెత్తింది.

ఆమె కళ్ళ నుంచి ధారగా కన్నీరు జారుతూనే ఉంది. జుత్తు ముడి వీడి వెంట్రుకలు గాలికి చిందర వందరగా ఎగురుతున్నాయి. వల్చని వెలుగులో ఆమె ముఖంలోకి చూసిన గంగులు తుళ్ళివడ్డాడు.

మెళ్ళో నల్లపూనల దండ, చేతులకి వెలిసిన మట్టి గాజులు, నుదుట పెద్ద కుంకుమ బొట్టు. గంగులు మననులో ఏదో రూవం లీలగా కదిలింది.

"ఇంతకీ నీకు వచ్చిన కష్టం ఏంటి తల్లీ? నీకు ఎవరూ లేరా?"

ఆమె జుత్తు ముడి పెట్టుకొంది. చెంగుతో కన్నీరు అద్దుకుంది. శూన్యంలోకి చూస్తూ నిర్వేదంగా అంది:

"లేకేం? ఉన్నారు. నాకు ఒక్కడే కొడుకు. వాడికి ఆరేళ్ళు. కడుపులో పెద్ద వుండు అయింది. హాస్పటల్‌లో చేర్పించాను. ఆవరేషన్ చెయ్యాలన్నారు డాక్టరు. ఇరవై నాలుగు గంటల్లోగా ఆవరేషన్ చెయ్యకపోతే నా బిడ్డ



చచ్చిపోతాడని కూడా చెప్పారు. మూడువేలు కావాలి. నా మెళ్ళో ఉన్న మంగళసూత్రాలూ, నా ఇంట్లో ఉన్న సామానూ చెంబూ, గిన్నెతో సహా అన్నీ అమ్మేశాను. నే పనిచేసే స్కూలుకెళ్ళి రెండు నెలల జీతం అడ్వాన్సుగా అడిగి తీసుకున్నాను. మొత్తం మూడువేలు తీసుకుని నిన్న ఉదయం హాస్పిటల్‌కి వెడుతున్నాను. ఎవడో రౌడీ నా వెనకాలే వేగంగా సైకిల్‌మీద వచ్చి నా చేతిలో డబ్బు సంచి కొట్టేసి మెరుపులా మాయమయ్యాడు."

"ఆఁ... !?"

"అవును. నిన్న సాయంత్రం మా అబ్బాయి చచ్చిపోయాడు. ఆపరేషన్ సరి అయిన టైమ్‌లో జరగక వాడి నూరేళ్ళ జీవితం మట్టిపాలైంది. నా బిడ్డని చేతులారా చంపుకున్నాను. ఇంకా నేనెందుకు బ్రతకాలి? ఎవరి కోసం బ్రతకాలి?" ఆమె కంఠం రుద్ధమైంది. గుండెలోంచి తన్నుకొని వస్తున్న దుఃఖం మాటల్ని మింగేసింది.

ఒక స్త్రీ అంత దగ్గరగా కూర్చుని...అంతగా ఏడుస్తుంటే ఎప్పుడూ చూడలేదు గంగులు. సంశయంగా...అడిగాడు:

"మరి...నీ భర్త?"

ఆమె పైట చెంగుతో కన్నీరు తుడుచుకుంది.

"నా భర్త బ్రతికే ఉన్నాడు. కాని నాలుగేళ్ళ క్రితం నన్ను వదిలిపెట్టి వేరే అమ్మాయిని చేసుకున్నాడు. ఎక్కడున్నాడో నాకు తెలియదు. నా భర్తా, ఆమే కలిసి నన్ను బలవంతాన ఇంట్లోంచి గెంటేశారు. నేను ఆ రోజే చచ్చిపోదామనుకున్నాను. కాని నా కొడుకు నా కాళ్ళకి బంధం అయ్యాడు. ఇప్పుడు ఆ బంధం కూడా తెగిపోయింది. ఇంక నేను ఏం చూసుకుని బ్రతకాలి? ఈ దుఃఖం, కడుపు శోకం ఎలా భరించాలి? నావల్ల కాదు." ఆమె రెండు చేతుల్లో ముఖం దాచుకుంది.

కడుపు శోకంతో ఎదురుగా గుండె లవిసేలా ఏడుస్తున్న ఆ మాతృమూర్తిని చూస్తూ గంగులు నిలువునా నీరైపోయాడు.

'ఆ బొట్టు, మెడలో నల్లపూసలు, చేతికి వెలిసిన గాజులు, నలిగి మాసికలు కట్టిన ఆ ఎర్ర రంగు చీర...! నిన్న ఉదయం తాను దొంగిలించిన డబ్బుసంచి నిస్సందేహంగా ఈమెదే! ఆలోచిస్తుంటే బాగా జ్ఞాపకం వస్తూంది. నిన్న కూడా ఈమె ఈ ఎర్రచీరలోనే ఉంది. నిన్న తను వేగంగా సైకిల్‌మీద వెళ్ళి ఆమె చేతిలోంచి డబ్బుసంచిని బలంగా గుంజుకున్నప్పుడు ఈ చీర తాలూకు కొన్ని ఎర్రటి దారంపోగులు కూడా తన చేతికి వచ్చాయి.

తను ఇప్పటికి ఎన్నోసార్లు డబ్బు, నగలు, చిన్న చిన్న వస్తువులు-ఇలా ఎన్నింటినో దొంగిలించాడు. కాని ఆ వస్తువు పోగొట్టుకున్నందుకు వాళ్ళు ఎంతగా బాధపడ్డారో, ఎలా ఏడిచారో తను చూడలేదు.

అసలు పొరపాటున కూడా వాళ్ళ గురించి తుల్ళి ఆలోచించలేదు.

కానీ తను చేసిన పనికి ఒక స్త్రీ, ఒక కన్నతల్లి కడుపు శోకంతో ఎలా కుమిలిపోతూందో ఇప్పుడు కళ్ళారా చూస్తున్నాడు- ఆమె వ్యథని చెవులారా వింటున్నాడు, గంగులుకి తన తల్లి జ్ఞాపకం వచ్చింది.

ఆవిడ చచ్చిపోయే ముందు మంచంలో ముసగదీసుకుని పడుకుని ఓ పక్క క్షయతో ఖళ్ళు ఖళ్ళున దగ్గుతూనే ఏడుస్తూ గంగుల్ని గుండెకి హత్తుకుంది.

"ఒరే నాయనా! గంగూ...నీకు అయ్య ఎలాగూ లేడు. పెంచి పెద్ద చేసి నిన్నో ఇంటివాణ్ణి చేసిపోదామనుకున్నాను. కాని ఆ మాయదారి దేముడు నన్ను తీసుకుపోతున్నాడు. ఒరే అయ్యా గంగూ! జాగ్రత్తగా మసలుకో నాయనా! చెడ్డ పనులు మాసెయ్యి. నేను కూడా లేనని, ఒంటిగా అయిపోయినానని దిగులు పడమాకు. నువ్వు మంచిగా ఉంటే ఊరంతా నీ చుట్టాలేరా!" అంటూ ఏవేవో హితబోధలు చేసింది.

తను చచ్చిపోతూంది అన్న దిగులుకంటె కొడుకు ఒంటరివాడు అయిపోతున్నాడన్న బాధే ఆవిణ్ణి ఎక్కువగా వేధించి కన్నీరు కార్పించింది.

ఇప్పుడు...తన ఎదురుగా కూర్చుని కడుపు శోకంతో కుమిలిపోతున్న ఆ స్త్రీని చూస్తుంటే గంగులుకి మరణశయ్యమీద ఉన్న తల్లి రూపమే జ్ఞాపకం వచ్చింది.

అంతే! శిల చిగురించినట్లు, నల్లరాయికి కదలిక వచ్చినట్లు గంగులు మనసు ఆర్ద్రమైంది. చప్పున నేలమీదికి వంగి గబాల్న ఆమె రెండు కాళ్ళూ పట్టుకున్నాడు.

"అమ్మా! నన్ను మన్నించు తల్లీ! నిన్న నీ డబ్బు సంచి కాజేసిన ఆ దొంగవెధవని నేనే! నేను చేసిన ఆ పాడు పని వల్ల ఇంత ఘోరం జరిగిపోతుందని నాకు తెలియదు." గంగులు కళ్ళ నుంచి జలజలా రాలిన కన్నీటి చుక్కలు ఆమె పాదాల్ని వెచ్చగా తడిపాయి.

ఆశ్చర్యంతో ఆమె గబాల్న తల ఎత్తింది.

"నువ్వా?...మెయిన్ బజారు పక్కసందులో నిన్న ఉదయం నా డబ్బు సంచి కాజేసింది నువ్వా?"

"అవును తల్లీ నేనే!" గంగులు కంఠం రుద్ధమైంది. సజల నయనాలతో రెండు చేతులూ జోడించాడు.

అంతే! పాము కాళ్ళకి చుట్టుకుంటే విదుల్చుకున్నట్టు ఆమె చటుక్కున తన పాదాలపై పడ్డ గంగులు చేతుల్ని విదిల్చింది. మెరుపు కొట్టినట్లు చివ్వున లేచి నిల్చుంది.

"ఛీ! దుర్మార్గుడా? నా డబ్బుసంచి కాజేసి నా కన్నబిడ్డని పొట్టన పెట్టుకున్నది నువ్వా? నిన్ను నేను మన్నిస్తాను. కాని...కాని... మరణించిన నా కన్నబిడ్డని నువ్వు తెచ్చివ్వగలవా?"

ఆమె కళ్ళు ఎర్రగా చింత నిప్పుల్లా జ్వలించాయి.

అల్లారుముద్దుగా పెంచుకున్న తన చిన్నారి కొడుకు రూపం కళ్ళ ముందు కదులుతుంటే...ఆమె రెండు చేతులతో గుండెలమీద బాదుకుంది.

"ఒరే నాయనా...నా కన్నతండ్రీ...నేనూ... నీ దగ్గరకే వచ్చేస్తున్నానురా..." అంటూ గబుక్కున దూకినట్లు కొండ అంచు దగ్గరకి పరుగెత్తింది.

"ఆగు తల్లీ!" అన్నాడు గర్జిస్తున్నట్లు గంగులు.

కాని అప్పటికే ఆలస్యమైపోయింది. నీళ్ళలో దబ్బుమన్న శబ్దం...! ఒక పెద్ద కెరటం అంతెత్తున లేచి కొండరాయికి 'ఢీ'కొని ఆమె దేహాన్ని అగాధంలోకి ఈడ్చుకునిపోయింది. పందెపు గుర్రాల్లా నురగలు కక్కుతూ ఆమెని లాక్కునిపోతున్న కెరటాలకేసి చూస్తూ నిర్వీర్యుడైపోయాడు గంగులు.

"ఒరే నాయనా గంగులూ! నీకు అయ్య ఎలాగూ లేడు. ఇప్పుడు నేను కూడా వెళ్ళిపోతున్నాను. ఒంటరిగా...ఎలా బ్రతుకుతావో...ఏమో!" మరణశయ్యమీది తల్లి మాటలు చెవుల్లో గింగురుమన్నాయి.

కళ్ళనుంచి జలజలా కన్నీళ్ళు జారిపోతుంటే కదిలిపోతున్న ఆ సముద్రపు కెరటాలకేసి ఖిన్నుడై చూస్తూ రెండు చేతులూ జోడించాడు గంగులు.

'మంచిగా బ్రతుకుతాను! మనిషిగా బ్రతుకుతాను!' ప్రతిజ్ఞ చేస్తున్నట్లు అతని అంతరాత్మ గొణిగింది. ●

